# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

- రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10లక్షలకు పెంపు
- జయశంకర్ జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా
- మహాలక్ష్మి, చేయూత పథకాలు ప్రారంభం


భూపాలపల్లిలో జెండా ఊపి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం రెండు పథకాలను ప్రారంభించిందని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. శనివారం భూపాలపల్లిలోని 100 పడకల దవాఖానలో మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలకు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ప్రజల కోసం ప్రారంభించిందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు, ట్రాన్స్‌జెండర్లు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద వయస్సుతో నిమిత్తం లేకుండా మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని, త్వరలో మహిళలకు మహాలక్ష్మి స్మార్ట్‌కార్డులను అందిస్తారని, అప్పటివరకు బస్సుల్లో మహిళలకు జీరో రూపాయల టికెట్లు అందించనున్నట్లు వివరించారు. మహిళలు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు బస్సులో చూపి ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద వైద్యానికి గరిష్ట పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచినట్లు చెప్పారు. ఈ పథకం కింద 1600 రకాల రోగాలకు 1900 ఎంప్యానల్‌మెంట్ ఉన్న ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తారని, ఈ రోజు నుంచి రూ.10లక్షల వరకు నగదు రహిత చికిత్స ప్రజలకు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం మహాలక్ష్మి పథకం, చేయూత పథకానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. బస్‌లో ప్రయాణించారు. మహిళలకు జీరో టికెట్లు ఇచ్చారు. అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జిల్లా, వైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్, ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# మహిళల కోసమే 'మహాలక్ష్మి'

- 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' కింద ఉచిత వైద్య సేవలు
- ములుగులో ప్రారంభించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి


ఆరోగ్యశ్రీ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు

ములుగు రూరల్, డిసెంబర్ 9: రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన ఆవరణలో చేయూత పథకం కింద రూ.10లక్షల రాజీవ్‌గాంధీ ఆరోగ్యశ్రీ పథకం, దవాఖాన ముందు జాతీయ రహదారిపై మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు సర్వీసులను కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10లక్షలతో తెల్ల ఆహారభద్రత కార్డు ఉన్న వారికి డయాలసిస్‌తోపాటు 126 రకాల వ్యాధులకు ఉచిత వైద్యసేవలను అందించనున్నట్లు తెలిపారు. ప్రజల వైద్య ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని పేర్కొన్నారు. కరోనా కష్ట కాలంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, అదే స్ఫూర్తితో రాజీవ్‌గాంధీ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వయసు పరిమితి లేకుండా ఆర్టీసీ బస్సు సర్వీసుల్లో బాలికల నుంచి వృద్ధురాళ్లు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు సర్వీసులు ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ఉచిత బస్సు సర్వీసులు విద్యార్థినులు, మహిళా ఉద్యోగులు, ఇతర మహిళలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఉచిత ప్రయాణాన్ని అభివృద్ధి చెందేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. చేయూత పథకానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం కలెక్టర్ మహిళలతో కలిసి బస్సులో గట్టమ్మ – ములుగు వరకు ప్రయాణించారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య, డీడబ్ల్యూఓ ప్రేమలత, ఆర్టీసీ డిపో మేనేజర్ సురేశ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పాల్గొన్నారు.

## పురుగులమందు తాగి వివాహిత ఆత్మహత్య

చిట్యాల, డిసెంబర్ 9: పురుగులమందు తాగి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండలంలోని బావుసింగ్‌పల్లిలో జరిగింది. ఎస్సై జంగిలి రమేశ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బానోత్ రజిత (47) మద్యానికి బానిసైంది. శుక్రవారం రాత్రి మద్యం మత్తులో భర్తతో గొడవపడింది. అదేరాత్రి పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు భూపాలపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతిచెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దాచిన అక్రమ కలప పట్టివేత

వెంకటాపురం (నూగూరు), డిసెంబర్ 9: మండల పరిధిలోని ఎదిర గోదావరి ఇసుక ప్రాంతంలో అక్రమంగా దాచిన టేకు కలపను శనివారం అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మండల అటవీశాఖ అధికారి చంద్రమౌళి కథనం ప్రకారం.. మండల పరిది ఎదిర గోదావరి రేవులో అక్రమంగా టేకు కలపను దాచి పెట్టారనే విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు చేసినట్లు తెలిపారు. సుమారు రూ.2.5లక్షల విలువైన 10 టేకు దిమ్మెలను స్వాధీనం చేసుకుని వెంకటాపురం అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు పేర్కొన్నారు. దాడుల్లో అటవీశాఖ అధికారి రాజేశ్ పాల్గొన్నారు.

## కాళేశ్వరానికి పోటెత్తిన భక్తజనం


స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

కాళేశ్వరం, డిసెంబర్ 9: కార్తీక మాసం చివరి శనివారం కాళేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఈనెల 12వ తేదీన కార్తీకమాసం ముగియనుంది. దీంతో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం భక్తులతో కళకళాడుతోంది. శనివారం తెలంగాణ, మహారాష్ట్రలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో కాళేశ్వరానికి చేరుకొని త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి సైకత లింగాలను పూజించారు. ఆలయంలో మహిళలు సామూహిక దీపారాధన, దీపదానం చేశారు. ముక్తీశ్వర స్వామిని దర్శించుకొని పలు ప్రత్యేక పూజలు చేశారు. దాదాపు 10వేల మంది భక్తులు హాజరై అభిషేకాలు, కుంకుమార్చనలు, కాలసర్ప దోష నివారణ, నవగ్రహ పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు వసతులు కల్పించారు.

## నేడు ఎన్ఎంఎంఎస్ పరీక్ష

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 9: జిల్లాలో ఈ ఆదివారం (డిసెంబర్ 10వ తేదీ) నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు భారత ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహించే ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాసేందుకు జిల్లాలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భూపాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భూపాలపల్లి, గణపురం, రేగొండ, మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల మండలాల నుంచి దరఖాస్తు చేసుకున్న 233 మంది, కాటారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కాటారం, మహదేవ్‌పూర్, మల్హర్‌రావు, మహాముత్తారం, పలిమెల మండలాల నుంచి దరఖాస్తు చేసుకున్న 148 మంది విద్యార్థులు రాయనున్నట్లు వివరించారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉంటుందని తెలిపారు.

## రామప్పలో విద్యార్థుల సందడి


రామప్పలో విద్యార్థుల సందడి

వెంకటాపూర్, డిసెంబర్ 9: మండలంలోని రామప్ప దేవాలయం శనివారం విద్యార్థులు, పర్యాటకులతో సందడి నెలకొంది. ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పూజల తర్వాత ఆలయ పూజారులు అందరికీ తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించగా ఆసక్తిగా విని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. రామప్ప సరస్సుకు చేరుకొని బోటింగ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**మెడనొప్పి వేధిస్తుందా..**

★మెడనొప్పి తీవ్రంగా ఉండి, మెడ ఎటు కదిలించిన వంగినా మెడనొప్పి తీవ్రంగా వేధిస్తుంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214.
NTW-323102

**CHANGE OF NAME**

★I, KONDAKURI NAVEEN KUMAR (Old Name), R/o. H.No. 22-7-92/1/G3, Gouthami Nagar, Warangal Mandal, Warangal Dist.- 506002, T.S., India have Changed my name to KANDUKURI NAVEEN KUMAR, S/o. KANDUKURI CHANDRAIAH (New Name), For all future purposes.
NTW-16833

**REAL ESTATE**



**వ్యవసాయ భూమి అమ్మబడును**

★రెండు ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. Near: వంగపల్లి క్రాస్ రోడ్, గ్రామం: లక్ష్మీపూర్, పరకాల–హుజురాబాద్ హైవే, మం. కమలాపూర్, జిల్లా: హనుమకొండ. సెల్: 8121374317.
NTW-00

**కుడా లే-అవుట్ ప్లాట్లు అమ్మకం**

★GWMC పరిధి ధర్మారం, నర్సంపేట్ రోడ్ న్యూ వెంచర్ 20 ఎ. బుకింగ్ మొదలైంది. మా పాత వెంచర్లో రీసెలింగ్ ప్లాట్లు కలవు. వరంగల్ కీర్తి నగర్, ఆరేపల్లి, చింతగట్టు, ఓగ్లాపూర్, ఘన్‌పూర్ (స్టే), O/o. సుబేదారి, HNK. T.స్వామి. సెల్: 9618331226.
NTW-5805

**కమర్షియల్ బిల్డింగ్ లీజు/ రెంటు**

★హన్మకొండ-కరీంనగర్‌కు వెళ్లే మేన్‌రోడ్డుకు, చింతగట్టు R.T.O & O.R.R. కు దగ్గర 33x110 (3600 Sft.) ఓపెన్ కమర్షియల్ బిల్డింగ్ షోరూంలకు (2&4) Any కమర్షియల్ (గ్లాస్‌మార్ట్స్, ప్లైవుడ్స్, రెస్టారెంట్స్, హాస్పిటల్స్‌కు అనుకూలం) గలది. Lease/ Rent కు ఇవ్వబడును. Cont. 9866324417.
NTW-321477

**WANTED**

★ప్రముఖ ప్రైవేట్ సంస్థలో పని చేయుటకు స్త్రీలు (టెలికాలర్స్), పురుషులు, రికవరి బాయ్స్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేయుటకు ANM, GNM లు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: 9030538473, 9963415295.
NTW-322874

★వంట మనిషి లేడిస్ హాస్టల్‌లో పని చేయుటకు కావలెను. రాంనగర్, హన్మకొండ. సంప్రదించండి సెల్: 9440804437, 8522050428.
NTW-00

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565